
Certified Mutual Fund Distributor & Financial Consultant



RAMESH MAGULURI

Cell: +91 90193 19694

Services:

- Mutual Funds (SIP/SWP/Lumpsum/Combo Plans/STP/Goal Based Investments)
- Mini PMS
- All Kind of Insurances
- Financial Planning
- Review of Portfolio in Regular intervals
- Handholding until u reach ur financial goals
- Free Consultation


RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

నవంబర్ : 12 మంగళవారం సంపుటి : 28 సంచిక : 268

# ప్రజా సమస్యల పరిష్కారమనేది నిరంతర ప్రక్రియ




**- నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎరిక్షన్ బాబు**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(నవంబర్ 11): ప్రజా సమస్యల పరిష్కారం ఒక్క రోజుకే పరిమితం కాదని, ఇది నిరంతర ప్రక్రియ అని, సమస్యల సత్వర పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని వై పాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎరిక్షన్ బాబు అన్నారు. సోమవారం పట్టణం లోని బాబు జగ్జీవన్, అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి, బాధ్యతగా 30 రోజులలో సమస్యను పరిష్కరించే దిశగా

2లో

## ఆలయ భూముల్లో ని అక్రమ కట్టడాలను

# కూల్చివేసిన అధికారులు



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 11) : పట్టణం లోని ఎండోమెంట్ భూములలో నిర్మించిన అక్రమకట్టడాలను అధికారులు జెసిబి తో కూల్చివేశారు. ఎయంసీ గోడౌన్ సమీపంలో ఉన్న ఎండోమెంట్ భూముల లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించారు. శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి

2లో

## విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన మహనీయుడు

# మౌలాన అబుల్ కలాం




**- జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా**

అగ్ని న్యూస్, ఒంగోలు (నవంబర్11): విద్య ద్వారానే కుటుంబం, తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందన్న లక్ష్యంతో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిన మహనీయులు జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని, వారి అడుగు జాడల్లో నేటి యువత ముందుకు నడవాల్సిన అవసరం వుందని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. సోమవారం మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భముగా మైనారిటీల సంక్షేమ, జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒంగోలులోని సెయింట్ థెరిస్సా హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత పాల్గొని జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏ వ్యక్తి అయినా, సమాజమైన అభివృద్ధి చెందాలంటే అది విద్యతోనే సాధ్యం అతుందని, విద్యకు అత్యంత ప్రాధాన్యతఇస్తూ విద్యా రంగంలో అనేక సంస్కరణలకు నాంది పలికిన వ్యక్తి జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని, వారిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. అత్యంత శక్తి వంతమైన ఆయుధం విద్య అని అన్నారు. నేడు ప్రకాశం జిల్లా వెనుకబడినదిగా చెప్పబడుచున్నదని, జిల్లాలో అక్ష్యరస్యతా శాతం 62 శాతం మాత్రమేనని, దాన్ని 100 శాతం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయడంతో పాటు తమ పిల్లలను కచ్చితంగా డిగ్రీ వరకు చదివించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటిని అరికట్టాల్సిన భాద్యత మనందరి పై ఉందన్నారు. బంగారు బాల్యం కార్యక్రమం ద్వారా జిల్లా యంత్రాంగం బాలికల విద్య పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుచున్నదన్నారు. బాల్య వివాహాల రహిత ప్రకాశం జిల్లా లక్ష్యంతో విద్యకు అత్యంత ప్రాధ్యాన్యత ఇస్తూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషి చేయడం జరుగుచున్నదన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం విద్యా ప్రమాణాలు మేరుగుపర్చేలా విద్య రంగంలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్య రంగ అభివృద్ధికి అనేక కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను డిగ్రీ వరకు చదివించాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై

2లో

# కానిస్టేబుల్ మస్తాన్ ఆత్మహత్య





**- కుటుంబ సభ్యులకు అండగా ఉంటామన్న పోలీసు అధికారులు**

అగ్ని న్యూస్,మార్కాపురం( నవంబర్ 11) : మండలం లోని కొట్టాలపల్లి గ్రామానికి చెందిన కానిస్టేబుల్ మస్తాన్ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇతను మార్కాపురం పోలీసు స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం.

**కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉంటాం – సీఐ**

మండలం లోని కొట్టాలపల్లి లో మృతి చెందిన కానిస్టేబుల్ వేముల మస్తాన్ మృతదేహానికి సిఐ సుబ్బారావు, పట్టణ ఎస్ఐ సైదు బాబులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు మస్తాన్ కుటుంబ సభ్యులకు 1.5 లక్షల చెక్కు అందచేశారు. అలాగే రూ.15 వేల నగదు అందజేశారు. మృతుడు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని సీఐ సుబ్బారావు హామీ ఇచ్చారు.

RK అగ్ని న్యూస్ The Power Of Truth


## ప్రజా సమస్యల పరిష్కారమనేది నిరంతర ప్రక్రియ

**మొదటి పేజీ తరువాయి**

అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రతి అర్జీ ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి రోజు మండల స్థాయి అధికారులు, ప్రజల సమస్యలు వినతుల రూపంలో తీసుకొని పరిష్కారం చూపుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆలయ భూముల్లో ని అక్రమ కట్టడాలను కూల్చివేసిన అధికారులు

**మొదటి పేజీ తరువాయి**

దేవస్థానానికి చెందిన సర్వే నెంబర్ 206/1బి లొ 6 ఎకరాలను, వైసిపి నేతలు ఆక్రమించుకొని ఎకరా ఏడు సెంట్లలో తాత్కాలిక నిర్మాణాలు నిర్మించుకొని అనుభవిస్తుండడంతో వారికి భూములు ఖాళీ చేయవలసిందిగా ఎండోమెంట్ అధికారులు ఇతంలో నోటీసులు జారీ చేశారు. నోటీసులు ఇచ్చినా ఖాళీ చేయక పోవడంతో జిల్లా ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ పానకాలరావు, ఈవో శ్రీనివాసరెడ్డి పోలీసు పహారా మధ్య భూములలో నిర్మించిన అక్రమ కట్టడాలను జెసిబి తో తొలగించి ఇనుప కంచెనుబిగించారు. ఎండోమెంట్ భూములను కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా అసిస్టెంట్ కమిషనర్ తెలిపారు. ఆలయ భూములను ఆక్రమించి, నిర్మాణాలు చేపట్టిన వారి భరతం పడుతున్న అధికారులకు జనం జేజేలు పలుకుతున్నారు.

## విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం

**మొదటి పేజీ తరువాయి**

ఉందన్నారు.ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ 11 సంవత్సరాల పాటు విద్యా శాఖా మంత్రిగా పనిచేసి విద్యారంగ అభివృద్ధి కి అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహనీయులు జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని, వారి జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని వారి సూచనలు, ఆశయాలను నేరవేర్చేలా ప్రతి ఒక్కరూ వారి అడుగుజాడల్లో నడవాలన్నారు.ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొని మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడిచిన గొప్ప వ్యక్తి జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత విద్యా శాఖామంత్రి గా పదవి చేపట్టిన తరువాత మనిషి తలరాతను మార్చే శక్తి విద్య వల్లనే సాధ్యమౌతుందని భావించి విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహనీయులు జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని అన్నారు.వారి కృషిని, ఔనత్యాన్ని భావితరాలకు తెలియచేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కపిల్ బాషా, అనీష్ ఖాన్, షేక్ సైదా, ఖలీల్ తుల్లా బాషా, గౌస్, పాదర్ పాల్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భముగా, మైనారిటీల సంక్షేమ జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన బండ్లమిట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఉర్దూ పాఠశాల విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులను అందచేసారు. ఈ సందర్భంగా ఆర్ టి సి లో పనిచేస్తూ మైనారిటీల అభివృద్ధికి కృషి చేసిన ఎస్.కె సర్దార్ ను, ఉర్దూ గ్రేడ్ -1 పండిట్ మహబూబ్ జాన్ లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మానాయక్, బిసి వెల్ఫేర్ అధికారి అంజల, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి నారాయణ, ఒంగోలు మునిసిపల్ కమీషనర్ వెంకటేశ్వర రావు, మైనారిటీ నాయకులు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాణించాలి




## - ఎస్పీ ఎఆర్ దామోదర్

అగ్ని న్యూస్,ఒంగోలు (నవంబర్ 11):విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆకాంక్షించారు. 11 సంవత్సరాల వయస్సు లోపు గల బాల బాలికలకు జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మినీ బాడ్మింటన్ ఛాంపియన్షిప్స్ -2024 ను ఒంగోలులోని లార్డ్ కృష్ణ బాడ్మింటన్ అకాడమీ లో సోమవారం ఎస్పీ ఏఆర్ దామోదర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. కాసేపు క్రీడాకారుల తో బాడ్మింటన్ ఆడి వారిని ఉత్సాహ పరిచారు. ఈ ఛాంపియన్షిప్ లో ప్రకాశం, ఈస్ట్ గోదావరి, గుంటూరు, అనంతపురం, చిత్తూరు, కృష్ణ, కడప, కర్నూల్, నెల్లూరు, శ్రీకాకుళం, విజయవాడ, వెస్ట్ గోదావరి, విశాఖపట్నం జిల్లాల నుండి బాలబాలికలు పాల్గొననున్నారు. ఇక్కడ గెలుపొందిన వారు నేషనల్ స్థాయిలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాలబాలికల్లో క్రీడా ప్రతిభను వెలికి తీయడానికి ఈ ఛాంపియన్షిప్ ఎంతోగాను దోహద పడుతుందన్నారు. పిల్లల్లో శారీరక ధృఢత్వం కోసం తల్లిదండ్రులు క్రీడలను ప్రోత్సహించాలన్నారు. క్రీడల్లో ప్రావీణ్యత సాధించేందుకు తల్లిదండ్రులు వారి పిల్లల్లో దాగి ఉన్న క్రీడా కౌశల్యాన్ని వెలికితీసేందుకు కృషి చేయాలని, క్రీడల్లో వారిని ప్రోత్సహిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకుంటారన్నారు.బాల్యదశ నుండి ఆటలు ఆడటం, వ్యాయామాలు చేయుట వలన శారీరక ధృఢత్వం, మానసిక ఉల్లాసం చేకూరుతుందని, అనేక ఆరోగ్య సమస్యలు రాకుండా శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతాయని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఆటలు ఓటమిని భరించే శక్తిని, కష్టాన్ని ఎదుర్కొన్నే ధైర్యాన్ని ఇస్తాయన్నారు. చిన్నారులు క్రమశిక్షణతో మెలగాలని, నిత్యము నేర్చుకునే తత్వాన్ని , పోటీతత్వాన్ని క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని, తల్లిదండ్రుల, గురువుల మాటలు చక్కగా వింటూ బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.ఈ ఛాంపియన్షిప్స్ లో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రూ 2000, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికీ రూ. 1000 చొప్పున పోలీస్ శాఖ తరుపున నగదు ప్రోత్సాహకం అందిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ కె.వి.రాఘవేంద్ర, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్, ఏ పి బాడ్మింటన్ సెక్రటరి అంకమ్మ చౌదరి, ఏ పి బి ఏ ప్రెసిడెంట్ ద్వారకానాథ్, ప్రకాశం జిల్లా అసోసియేషన్ చైర్మన్ అద్దంకి మురళి కృష్ణ, లార్డ్ కృష్ణ బాడ్మింటన్ అకాడమీ చైర్మన్ శిద్దా సుధీర్ కుమార్, కోచ్ లు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ ను కలిసిన మాజీ మంత్రి సురేష్



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 11): సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ ను, రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. సబ్ కలెక్టర్ కార్యాలయం లో ఆయనను కలిసిన మాజీ మంత్రి సురేష్ సబ్ డివిజన్ పరిధిలోని పలు అంశాలపై చర్చించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అందుకు వైసీపీ తరపున తమవంతు సహకారం ఉంటుందని ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## శరవేగంగా సిసి రోడ్డు నిర్మాణ పనులు



అగ్ని న్యూస్,తర్లుపాడు (నవంబర్ 11): మండలం లోని సూరేపల్లి గ్రామం లో 15 లక్షల రూపాయల వ్యయం తో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి పథం లో నడిపించేందుకు సిమెంట్ రోడ్ల ను వేస్తున్నారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ ఏఈ మహంకాలయ్య సి సి రోడ్లు నాణ్యతగా వేసేలా దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమం లో ఇంజనీరింగ్ అసిస్టెంట్ టీ కాశిరెడ్డి, రవితేజ, కాంట్రాక్టర్ యోగయ్య పాల్గొన్నారు.

## లింగారెడ్డి కాలనీలో ఘనంగా జాతీయ విద్య దినోత్సవం



అగ్ని న్యూస్,తర్లుపాడు (నవంబర్11): మండలం లోని లింగారెడ్డి కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మౌలాలి ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్.మౌలాలి మాట్లాడుతూహౌ ప్రతి ఏటా నవంబరు 11 న మన దేశంలోహౌ జాతీయ విద్యాహౌదినోత్సవాన్ని నిర్వహిస్తారు అని, స్వాతంత్ర సమరయోధుడు,భారతరత్న, దేశానికి మొదటి విద్యాశాఖ మంత్రిహౌ గా పనిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షేక్. షేక్షావలి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :



## వీరికి ట్రాఫిక్ నియమాలు మాకు వర్తించవా ?

అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 11): పట్టణంలోని రాచర్ల గేటు సెంటర్ వద్ద ఇటీవల రోజు రోజుకి ట్రాఫిక్ పెరుగుతున్న దృష్ట్యా పోలీస్ శాఖ బ్యారికేడ్లను ఏర్పాటు చేసి, ట్రాఫిక్ నియంత్రణ చేస్తున్నారు. దీనిపై ప్రజలలో మంచి స్పందన కూడా ఉంది. పోలీస్ శాఖ పనితీరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి సందర్భంలో ఆర్టీసీ బస్సుల వారు అంతా మా ఇష్టం అంటూ రాంగ్ రూట్లో బస్సులు తీసుకుని వెళ్లడంపై ప్రజల్లో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఆర్టీసీ ఉద్యోగులు కాస్తా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జనం కోరుకుంటున్నారు.

## అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన డాక్టర్ మన్నె రవీంద్ర



అగ్ని న్యూస్,పుల్లలచెరువు (నవంబర్ 11): మండలం లోని కొమరోలు గ్రామంలో శనివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయిన ఇంటిని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ డాక్టర్ మన్నె రవీంద్ర పరిశీలించారు. అనంతరం బాధితులను పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తరపున వారిని ఆదుకుంటామని తెలిపారు. ఆయన వెంట కొమరోలు సర్పంచి కొల్లిపాటి శ్రీను, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవం



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 11): స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం స్వతంత్ర భారత దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి,భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి సందర్భంగా జాతీయ విద్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా హెచ్ యం మాట్లాడుతూ విద్యార్థులకు, గొప్ప నాయకుల జీవితం ఆదర్శనీయమని తెలియజేశారు. స్కూల్ అసిస్టెంట్ ఉర్దూ సయ్యద్ సమీవుల్లా బాష, మౌలానా అబుల్ కలాం ఆజాద్ వ్యక్తిగత విషయాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

RK అగ్ని న్యూస్ The Power Of Truth

12 మంగళవారం , నవంబర్ 2024

## పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి



**- ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు**

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 11): సోమవారం మండలంలోని మిట్టమీదపల్లి, బొందలపాడు గ్రామాలలో ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ మాట్లాడుతూ రైతులు, పొగాకు పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలైన శనగ, మినుము, కంది, పెసర, అలసంద, సజ్జ, కొర్ర పంటలను సాగు చేసుకోవాలని, వాటి ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభం పొందవచ్చునని రైతులకు తెలియజేసారు. పొగాకు మార్కెట్ ధరలు స్థిరంగా లేకపోవడం, సాగు ఖర్చులు, అధిక కూలీల ధరలు, కౌలు ధరల వలన రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అందువలన పొగాకు సాగు విస్తీర్ణం తగ్గించాలని ఆయన రైతులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం రబీలో సాగు చేసే శనగ, మినుము, వరి, మొక్కజొన్న, మిరప, జొన్న వంటి పంటలకు రైతులు ఫసల్ బీమా ప్రీమియం మీసేవల ద్వారా గాని, సి.యస్.సి సెంటర్ల ద్వారా గాని చెల్లించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భూపతిపల్లి రైతుసేవా కేంద్రం సిబ్బంది రమణి, రైతులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగ ఆర్ ఓ వాటర్ ప్యూరిఫై మిషన్లు





అగ్ని న్యూస్,పొదిలి (నవంబర్ 11):విద్యార్థుల దాహం తీర్చేందుకు పొదిలి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు మే నెలలో రెండు వాటర్ ప్యూరిఫై మిషన్లు మంజూరు కాగా వాటిని మే నెలలో తెచ్చి పాఠశాల ప్రాంగణంలో కళావేదిక పైన పెట్టారు. కానీ అవి ఇప్పటికీ నిరూపయోగంగానే ఉన్నాయి. వాటిని స్థిరపరచి విద్యార్థులకు శుద్ధ జలాన్ని అందించాలంటే ఖర్చుతో కూడిన పని అని, పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ప్రస్తుతం ప్రతి రోజు తమ సొంత డబ్బులతో నీళ్లు కొని విద్యార్థులకు అందిస్తున్నామని ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. టీడీపీ ప్రభుత్వంలో అయినా ఆ రెండు మిషన్లను ఒక చోట అమర్చి ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేసి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మంచి నీరు అందించాలని కోరుకుంటున్నారు. మరో వైపు వాటిని కళావేదిక పైన పెట్టడంతో అసెంబ్లీకి కానీ, వేరే ఏదైనా కార్యక్రమం చేసుకోవాలన్న ఇబ్బందిగా ఉందని ఉపాధ్యాయులు తెలిపారు.అదే విదంగా కళావేదిక అసంపూర్ణంగా మిగిలిపోయిందని, పైన రేకులు వేయాలంటే నిధులు అవసరమని స్థానిక నాయకులు చొరవ చూపి కళావేదిక సంపూర్ణం చేయాలని కోరారు.

**ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :**

## వాసవి విద్యార్థికి గోల్డ్ మెడల్



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్11): స్థానిక వాసవి విద్యానికేతన్ లో ఎనిమిదో తరగతి చదువుతున్న వరుణ్ అనే విద్యార్థి సౌత్ జోన్ సిలంబం ఛాంపియన్షిప్ 2024 లో గోల్డ్ మెడల్ సాధించాడు. ఆంధ్రప్రదేశ్ సిలంబం అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహించిన ఈ పోటీలలో అన్ని జిల్లాల వారు పాల్గొన్నారు. వారిలో ప్రకాశం జిల్లా నుండి జి. వరుణ్ పాల్గొని గోల్డ్ మెడల్ సాధించడం సంతోషకరమైన విషయం అని ఇటువంటి కళలు కనుమరుగకుండా నేర్చుకుని మెడల్స్ సాధించడం ఎంతో గర్వకారణం అని ప్రిన్సిపాల్, డైరెక్టర్ కే రంగయ్య ,ఉపాద్యాయ సిబ్బంది, విద్యార్థి వరుణ్ ను అభిందించారు. ఇంకా ఇలాంటి ప్రోత్సాహకాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

## ఉర్దూ పాఠశాలలో ఘనంగా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి వేడుకలు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (నవంబర్ 11): యంపి యుపిఎస్ ఉర్దు పాఠశాలలో హెచ్ యం దాదా బాషా అధ్యక్షతన నిర్వహించిన అబుల్ కలామ్ ఆజాద్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా యం ఈ ఓ ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ అబుల్ కలామ్ ఆజాద్ స్వతంత్ర సమర యోధులు గా, భారత మొదటి విద్యాశాఖ మంత్రిగా సేవ చేసినందుకు ఆయన జయంతి ని జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ఈ ఉర్దూ పాఠశాలలో మొదటి సారిగా ఉద్యోగం పొంది ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ యం గా బోయలపల్లి లో పదవీ విరమణ చేసిన మహబూబ్ బాషా, ఉర్దూ పాఠశాలలో ఆర్థికంగా వెనుకబడి మంచి ప్రతిభ కనబరిచిన నలుగురు (3వ తరగతి డి. అఫ్రీన్, 5వ తరగతి సల్మాన్, 6వ తరగతిఆరిఫ్, బాబావలి ) ఒక్కొక్కరికి( రూ.1000 చొప్పున రూ.4000 బహుమతిగా అందించడం జరిగింది అని విశ్రాంత హెచ్ యం బాషాను కొనియాడారు. ఈ హెచ్ యం రిటైర్మెంట్ సమయంలో పెద్ద బోయలపల్లి పాఠశాలకు దాతల సహకారంతో కాంపౌండ్ వాల్ నిర్మించి అందరి మన్ననలు పొందారని ఆంజనేయులు అభినందించారు. యం ఈ ఓ 2 మల్లు నాయక్ మాట్లాడుతూ అబుల్ కలామ్ ఆజాద్ ను ఆదర్శంగా తీసుకుని ఆయన లాగా మంచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ యం పిచ్చి రావు, హెచ్ యం దాదా భాషా, ఉపాధ్యాయులు ముర్తుజ వలి, జిలానీ భాషా, విజయ బాబు, కోటేశ్వర రావు, గఫార్, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## వంద రూపాయలు చెల్లిస్తే ఐదు లక్షల ప్రమాద భీమా



అగ్ని న్యూస్,తర్లుపాడు (నవంబర్ 11): మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు తర్లుపాడు లోని స్థానిక ముదిరాజ్ కాలనీలో టిడిపి నాయకులు ఈర్ల వెంకటయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమం 2024-2026 ప్రారంభమైంది.ఈ సందర్భంగా వారు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం రుసుము ఒక రూపాయి నుంచి ఆరంభమై నేడు 100 రూపాయలకు చేరిందని, టీడీపీ సభ్యత్వం తీసుకోవడం సమాజంలో ఒక గౌరవం,గుర్తింపుగా మారిందన్నారు.హౌఅన్ని వర్గాలకు సముచిత స్థానం ఇచ్చిన రాజకీయ విశ్వ విద్యాలయం తెలుగుదేశం పార్టీ అని కొన్ని కుటుంబాలకు పరిమితమైన అధికారం పదవులను అందరికీ అందేలా చేసిందని అన్నారు.

## మాజీ సీఎం జగన్ ను కలిసిన మండల వైకాపా నాయకులు





అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (నవంబర్ 11): తాడేపల్లి లో వైయస్ఆర్ కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని నియోజకవర్గ పరిధిలోని మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పుల్లలచెరువు మండలం చాపలమడుగు సర్పంచ్ తమ్మినేని సత్య నారాయణరెడ్డి (సత్తిరెడ్డి గారు),యర్రగొండపాలెం వైసీపీ మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల రెడ్డి లు జగన్ మోహన్ రెడ్డి ని కలిశారు. ఈ సందర్భంగా వారు,ప్రస్తుతం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను,జగన్ కు వివరించారు.






## రహదారి కి ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను తొలగింపచేసిన ఎస్ఐ నాయక్



అగ్ని న్యూస్,కొమరోలు (నవంబర్ 11): మండలం లోని ఎడమకల్లు, ముక్తాపురం గ్రామాల మధ్య రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను ఎస్ఐ వెంకటేశ్వర నాయక్ సోమవారం జెసిబి సహాయంతో తొలగించారు. ముఖ్యంగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి మూలమలుపుల వద్ద అధికంగా పెరిగిన పిచ్చి మొక్కలన ు తొలగించినట్లు ఆయన చెప్పారు. మంచు కాలం ప్రారంభం అయితున్న నేపథ్యంలో వాహనదారులు జాగ్రత్త వహించాలని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపలని సూచించారు. ప్రమాదం జరిగే ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలలో ప్రమాదాలు నివారించే కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని ఎస్సై వెంకటేశ్వర నాయక్ తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి గా ఎమ్మెల్యే చంద్రశేఖర్



అగ్ని న్యూస్,పెద్దారవీడు (నవంబర్ 11): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాడిపత్రి చంద్రశేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి చంద్రశేఖర్ కు అధికార ప్రతినిధి గా నియమిస్తూ, నియామక పత్రాన్ని అందజేశారు.అనంతరం ఎమ్మెల్యేచంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన ప్రారంభమైంది అని దుయ్యబట్టారు. కమీషన్ల కోసం కక్కుర్తి పడే నాయకులు అధికారంలో ఉండడం ఈ రాష్ట్ర ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం అని వ్యాఖ్యానించారు.

# నాతనాంపల్లిలో వీధి కుళాయిలకు నీరు రాక అవస్థలు

- రెండు నెలలుగా నీరు రాక ఒట్టి పోయిన కుళాయిలు
- నిర్లక్ష్యపు సమాధానం ఇస్తున్న ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ ప్రతాప్ రెడ్డి
- గేదెలు కట్టేందుకు వాడుతున్న కుళాయి పైప్



పిచ్చి చెట్లలో కాలిపోయిన నీటి బోరు



అద్వానంగా కొళాయిలు లేకుండా దర్శనం ఇస్తున్న నీటి ట్యాంక్

అగ్ని న్యూస్,తర్లుపాడు (నవంబర్ 11): మండలం లోని మంగళకుంట పంచాయతీలో గల నాతనంపల్లి గ్రామంలో ప్రజలు నీటికోసం ఇక్కట్లు పడుతున్నారు.గ్రామంలో దాదాపు 140 కుటుంబాలు ఉండగా గ్రామంలో ఇంటింటికి ఏర్పాటు చేసిన కుళాయిలు నిరూప యోగంగ దర్శనం ఇస్తున్నాయి. గ్రామంలో ఏర్పాటు చేసిన ట్యాంక్ లు ఎండిపోయి దర్శ నం ఇస్తున్నాయి. గ్రామం లో హెడ్ ఓవర్ ట్యాంక్ నిర్మించినప్పటికి, ప్రారంభోత్సవానికి నోచుకోకుండా మొండిగా దర్శనమిస్తోంది. ఒక వీధి లో వీధి కుళాయిలు వచ్చే బోరు చెడిపోయి రెండు నెలలు అయిన పట్టించుకున్న దాఖలాలు లేవు పిచ్చి చెట్లతో దర్శనం ఇస్తున్న బోరు, మిగతా మూడు విధులలో వీధి కుళాయిలు ఏర్పాటు చేసినప్పటికి నీరు వదిలేందుకు బోరు లేక ఒట్టి పోయి కనిపిస్తున్నాయి. గ్రామంలో ఒక్క బోరు నుండి వస్తు న్న నీరు ట్యాంక్ కు వస్తుండడంతో ఆ ట్యాంక్ నుండి మోసుకునే పరిస్థితి నెలకొన్నది.ఆ ట్యాంక్ కు కూడా కుళాయిలు లేకపోవడం ఇబ్బంది పడుతూ నీళ్లు పట్టుకుంటున్నారు. పాచిని,చిల్ల చెట్లను తలపిస్తూ ట్యాంక్ అధ్వానంగా కనిపిస్తుంది. అక్కడి నుండి గ్రామంలో పాడి పశువులకు పొలాలకు పనులకు వెళ్లాల్సిన ప్రజలు అచ్చం నీళ్ళ కోసం సమయాన్ని వెచ్చించి పశువులకు నీరు మోసుకునే పరిస్థితి గ్రామం లో నెలకొన్నది. అక్కడి నుండి ఆపసోపా లు పడుతూ చిన్న పిల్లలు నీరు మోస్తూ ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో మూడు బోరు బావులు వున్నా మరమ్మత్తులు చేపించకుండా అలసత్వం వహిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామం లో నీటి సమస్యను ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ దృష్టికి తీసుకెళ్లి మాట్లాడిన ఒక పాత్రికేయుడికి నిర్లక్ష్యం గా నీరు లేకుండా రెండు నెలలుగా ప్రజలు ఎలా ఉంటారని నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చి విధి నిర్వహణ సక్రమంగా చేయాల్సిన ఏఈ అలసత్వధోరణితో నిర్లక్ష్య సమాధానం ఇవ్వడం విధుల పై నిర్లక్ష్యం కు నిదర్శనంగా తెలియ జేస్తుంది. ఇకనైనా సంబంధిత ఉన్నత అధికారులు గ్రామం లో నీటి సమస్య ను పరిష్కరించి విధులపై నిర్లక్ష్య సమాధానం ఇస్తున్న ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ ప్రతాప్ రెడ్డి పై చర్యలు లు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



నీరు రాకపోవడం తో గేదెలను కట్టేసేందుకు వాడుతున్న కొళాయిలు



బకెట్లతో నీటిని మోస్తున్న చిన్నారులు





నీరు లేకుండా దర్శనం ఇస్తున్న నీటి ట్యాంక్

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# పిఠాపురం పాదగయ ఆలయ సిబ్బంది నిర్లక్ష్యం




(అగ్ని ప్రతినిధి, రాజమండ్రి)పరమ పవిత్రమైన పిఠాపురం పాదగయ ఆలయ క్షేత్రంలో అధికారులు,సిబ్బంది నిర్లక్ష్యం మరొకసారి బయటపడింది. భక్తులు అతి పవిత్రంగా భావించి యజ్ఞ యాగాదులు, హోమాలు నిర్వహించే హోమ గుండంలో పూర్ణాహుతి పూర్తి కాకముందే ఆలయంలో మూలన పడి ఉన్న చిత్తు కాగితాలు, స్వామి అమ్మవార్ల ఫోటోలు ముద్రించిన రసీదు పుస్తకాలు తీసుకువచ్చి పవిత్రమైన హోమ గుండంలో వేసి కాల్చి వేశారు. ఈ ఘటన చూసిన భక్తులు ఆలయ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ యజ్ఞ యాగాదులు, హోమాలు భక్తి భావంతో అతి పవిత్రంగా నిర్వహిస్తున్నామని, అటువంటి హోమ గుండంలో చిత్తు కాగితాలు వేసి కాల్చడం ఏమిటని నిలదీశారు. స్వామి అమ్మవార్ల ఫోటోలు ముద్రించిన రసీదు పుస్తకాలను మంటల్లో వేసి కాల్చడం పై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శంకర్ దత్త అనే భక్తుడు మాట్లాడుతూ...తాను మోక్ష నారాయణ బలి అనే హోమాన్ని అత్యంత భక్తితో నిర్వహించానని, హోమం ముగిసిన వెంటనే పూర్ణాహుతి ఆరకముందే, తాను హోమం నిర్వహించిన హోమగుండంలో సంచులతో చిత్తు కాగితాలను తీసుకొచ్చి హోమగుండం మంటల్లో వేశారని, వారి వేసిన కాగితాల్లో అన్నింటి పై స్వామి అమ్మవార్ల ఫోటోలు ముద్రించి ఉండటం చూశానని ఆవేదన వ్యక్తం చేశారు.ఆలయ సిబ్బందిని ఇదేమిటి అని ప్రశ్నించిన తనకు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని అన్నారు. పవిత్ర ఆలయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆలయ అధికారులు, సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుని ఆలయ పవిత్రతను కాపాడాలని కోరుతున్నామన్నారు.

## బాధ్యులపై చర్యలు తీసుకోవాలి : హిందూ సంఘాలు

పాదగయ క్షేత్రంలో పవిత్రమైన హోమగుండంలో ఆలయ సిబ్బంది సాంప్రదాయాన్ని మంట గలిపేలా అతి నిర్లక్ష్యంగా వ్యవహరించారని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని హిందూ సంఘాలు డిమాండ్ చేశాయి. హోమ ద్రవ్యాలు వ మాత్రమే వేయవలసిన స్థానంలో శ్రీ రాజ రాజేశ్వరీ సమేత శ్రీ కుక్కుటేశ్వర స్వామి ఫొటోలు ముద్రితమై ఉన్న రశీదు పుస్తకాలు బస్తాతో తెచ్చి హోమ గుండంలో వేయడం క్షమించరాని అపచారమన్నారు. వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో హిందూ సంఘాలు ఆధ్వర్యంలో పాదగయ క్షేత్రం వద్ద ధర్నా చెయ్యడం జరుగుతుందని హెచ్చరించారు.

# మండలంలో విద్యుత్ అధికారుల ఆకస్మిక తనిఖీలు



అగ్ని న్యూస్, మార్కాపురం (నవంబర్ 11): మండలం లో సోమవారం విద్యుత్ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. విద్యుత్ శాఖ అధికారులు 41 బృందాలుగా విడిపోయి సుమారు 32 గ్రామాలలో 1445 సర్వీసులు ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. ఈ తనిఖీల లో అనధికారికంగా వాడుతున్న,మాల్ ప్రాక్టీస్ కేసులు, అధిక లోడు వినియోగిస్తున్న వినియోగదారులు మీద కేసులు రాయడం జరిగింది. సుమారు 63 కేసులు లకు గాను ఒక లక్ష 67 వేల రూపాయలు అపరాధ రుసుము విధించడం జరిగింది. ఈ తనిఖీలు విద్యుత్ శాఖ ఎగి□క్యూటివ్ ఇంజనీర్, (మార్కాపురం) పి.వి. నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (ఒంగోలు) హైమావతి ఆధ్వర్యంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,(మార్కాపురం ) ఎస్.సియా నాయక్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (మార్కాపురం రూరల్ ) వై.నాగేంద్ర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కంభం ,గిద్దలూరు వివిధ మండలాల ఏఈలు సిబ్బంది పాల్గొన్నారు.







# హెడ్ కానిస్టేబుల్ హఠాన్మరణం



అగ్ని న్యూస్,ఒంగోలు(నవంబర్ 11) : వైకాపా అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నేతలు అసెంబ్లీలో నారా భువనేశ్వరి పై తీవ్ర ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఆ మాటలను ఖండిస్తూ తమ ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నానంటూ అప్పట్లో ధైర్యంగా వాయిస్ మెసేజ్ ఇచ్చిన ఒంగోలు కు చెందిన హెడ్ కానిస్టేబుల్ (624) కె. విజయ్ కృష్ణ సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన మృతికి పలువురు పోలీసులు తమ సంతాపాన్ని తెలియజేశారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)